జనం కోసం.. అక్షర సమరం

# ఇదీ సంగతి

సంపుటి: 3 - సంచిక: 361 | 24 ఆగస్టు 2025 | ఆదివారం | 4 పేజీలు



సాయి మెస్ టిఫిన్ వద్ద గొడువ పడుతున్న వ్యక్తులు, సముదాయిస్తున్న పోలీసులు




# సాయిమెస్ వద్ద అర్ధరాత్రి తన్నుకున్న అల్లరిమూకలు



- తెల్లవారు జామున దాక సాగుతున్న సాయి మెస్ దందా
- తినడానికి వచ్చి తన్నుకున్న రెండు గ్యాంగ్‌లు

(మర్రి కిరణ్, ఇదీ సంగతి)

పోలీసుల ఆంక్షలు బేఖాతర్ చేస్తూ నగర నడిబొడ్డున అదికూడా సీపీ క్యాంప్ ఆఫీస్‌కు కూత వేటు దూరం ఉండే సాయిమెస్ దర్జాగా తెల్లవారు జామున దాక తమ దందా సాగించుకుంటుంది. అదే హెూటల్‌కు తినడానికి రెండు గంటల ప్రాంతంలో వచ్చిన రెండు గ్యాంగ్‌ల మధ్య మాట మాట పెరిగింది తన్నుకున్నారు. రాత్రి విధుల్లో ఉన్న ఆరో టౌన్ ఎస్సై హుటాహుటి రావడంతో అనర్థం తప్పింది. అయిన తాగిన మైకంలో ఆ యువకులకు సర్ది చెప్పడానికి పోలీసులు చాలా సేపే శ్రమించారు. పెట్రోలింగ్‌లో ఉన్న ఎస్సై అసలు హెూటల్ తెల్లవారు జామున దాక ఎలా తెరిచి ఉందని అవాక్కు అయ్యారు. బస్టాండ్‌లో ఉండే హెూటల్ రాత్రి పదకొండున్నరకే మూసేశారు మీరు ఎలా తెరిచారు అంటూ ఎస్సై వాకబు చేస్తే ఎహే మా సార్ కాంగ్రెస్ లీడర్ కదా ఇదిగో స్పెషల్ పర్మిషన్ ఉందని పత్రాలు ఇచ్చాడు. సరే తన పరిధిలో లేని పంచాయితీ నాకెందుకు అనుకోని గొడవ సద్దమనిగేలా చేసి వెళ్లి పోయారు. నిజానికి కమిషనర్ సాయి చైతన్య నగరంలో వ్యాపార సముదాయాలను 11 గంటల వరకు మూసేయాలని ఆదేశించారు. ఆంక్షలను అమలు చేసే విషయంలో ఆయన నిక్కచ్చిగా వ్యవహరించారు. గత మూడు నెలలుగా స్థానిక పోలీసులు సైతం రాత్రి పదిన్నరకు కూయ్యు కూయ్యు అంటూ సైరన్‌లు మోగిస్తూ హడావుడి చేస్తూ సీపీ ఆదేశాలను అమలు చేస్తున్నారు. ఆంక్షలు ఉల్లఘించి షాప్‌లు తెరిచే వారిమీద కేసు నమోదు చేసి కోర్టుకు తీసుకెళ్లారు. దీనితో సహజంగానే వ్యాపారుల్లో వణుకు పుట్టింది. షాప్‌లు నిర్ణిత సమయానికే మూసేస్తూ వస్తున్నారు. కానీ శనివారం తెల్లవారు జామున దుబ్బ కోటగల్లికి ప్రాంతాలకు చెందిన యువకులు బస్టాండ్ ఎదురుగా ఉండే సాయి హెూటల్‌కు తినడానికి వచ్చారు. అక్కడే ఆ రెండు గ్యాంగ్‌ల మధ్య మాట మాట పెరిగి తన్నుకున్నారు.

---

## సీఎంసిలో రగడ.. చైర్మన్‌ను అడ్డుకున్న సెక్యూరిటీ

(నిజామాబాద్, ఇదీ సంగతి)

క్రిస్టియన్ మెడికల్ కాలేజీలో ఆధిపత్య పోరు పరాకాష్టకు చేరింది. శనివారం కాలేజీ ప్రాంగణానికి వచ్చిన చైర్మన్ షణ్ముఖ లింగం, డైరెక్టర్ జేఎన్ రావును సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. కాలేజీలో వెళ్ళడానికి గేట్లు తెరవబోమని సెక్యూరిటీ సిబ్బంది తెలిపారు. నేను చైర్మన్ హోదాలో వస్తే నన్ను అడ్డుకుంటారా అంటూ ఆయన నిలదీశారు. సెక్యూరిటీ సిబ్బందిని ప్రశ్నించిన చైర్మన్ డైరెక్టర్ గేట్లు ఓపెన్ చేయకుంటే పగలగొట్టి మరి లోపటికి వెళ్తానని చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

